## ఇల్లందు నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహణ





**తొలి సమయం, ఇల్లందు;మే, 02:**
ఇల్లందు నియోజకవర్గంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బొజ్జాయిగూడెం గ్రామ పంచాయితి పరిధిలోని ఎస్ఎస్ గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, వాటిపై జరుగుతున్న వ్యయంపై అధికారులు సంక్షిప్త వివరణ ఇచ్చారు.అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడంతో పాటు, స్వయం సహాయక సంఘాల స్టాళ్లను పరిశీలించారు. 41 మహిళా సంఘాలకు రూ.3.26 కోట్ల చెక్కులను పంపిణీ చేశారు. వ్యవసాయం, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన పోస్టర్లను కూడా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ఉచిత బియ్యం, విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు, వడ్డీ లేని రుణాలు వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి రోడ్లు, ఆసుపత్రులు, పాఠశాలలు నిర్మిస్తున్నామని, రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని సూచించారు.ఈ సమావేశంలో ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, అధికారులు, మార్కెట్ కమిటీ, మున్సిపల్ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత సమ్మర్ ఆర్చరీ కోచింగ్ శిబిరాన్ని సందర్శించిన శ్రీ పుట్ట శంకరయ్య













**తొలి సమయం ఏప్రిల్ మహబూబాబాద్ 02:**
గత ఏడు రోజులుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలుర), మహబూబాబాద్ నందు తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్, ఖమ్మం మరియు వరంగల్ జిల్లా ఆర్చరీ అసోసియేషన్స్, శ్రీ సాదుల ముత్తయ్య గారి మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ ఆర్చరీ కోచింగ్ శిబిరం దిగ్విజయంగా కొనసాగుతోంది.ఈరోజు ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా డెవలప్మెంట్ కమిటీ సభ్యులు శ్రీ పుట్ట శంకరయ్య గారు శిబిరాన్ని సందర్శించి, శిక్షణ పొందుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆర్చరీలోని పలు మెలకువలు, క్రమశిక్షణ, ఏకాగ్రత మరియు ఆర్చరీ క్రీడా ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్చరీ శిక్షకులు కాయం పృథ్వి, కాయం లక్ష్మణ్, బత్తుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభ కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్



**తొలి సమయం,కామేపల్లి; మే, 02:**
కామేపల్లి మండలం బండిపాడు గ్రామానికి చెందిన జాటోత్ భద్రాజీ -రంగమ్మ ల దంపతుల కుమారుడు ప్రసాద్ -మౌనిక ( కామేపల్లి మండలం బండిపాడు గ్రామానికి చెందిన గుగులోత్ బాబురావు -కైక దంపతుల కూతురు ) వివాహానికి మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్, మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు వివాహ శుభ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి కలకాలం చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రుక్కితండా సర్పంచ్ గుగులోత్ రమాదేవి, గుగులోత్ రవి మాజీ ఉపసర్పంచ్ కొమ్మి నేని శ్రీనివాసరావు, మేకల మల్లిఖార్జునరావు, జాటోత్ రామా,జాటోత్ భద్రాజీ, రంగమ్మ, గుగులోత్ కిషన్, కురసం రవి, జాటోత్ భాస్కర్ రావు, జాటోత్ మంగుతు,జాటోత్ హరికిషన్, గుగులోత్ శ్రీనివాస్, గుగులోత్ సక్రామ్, పరిగల లింగం, కురసం శోభన్ బాబు, గుగులోత్ దేవుసింగ్ బంధుమిత్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన జడ్జి స్వరూప కాటం




**తొలి సమయం, ఇల్లందు;మే, 02:**
శనివారం ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గా కాటం స్వరూప ఈరోజు ఉదయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ బి. రవికుమార్ వద్ద నుండి బాధ్యతలు స్వీకరించినారు. వారికి ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. రవికుమార్ నాయక్ మరియు కార్యవర్గ సభ్యులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికినారు. అనంతరం వారు మాట్లాడుతూ బార్ అండ్ బెంచ్ పరస్పరం సహకారంతో కక్షిదారులకు న్యాయ సేవలు అందించాలని తెలిపినారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జి గారితో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. రవికుమార్ నాయక్, మరియు కార్యవర్గ సభ్యులు సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ధ్యేయం: డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**తొలి సమయం, వనపర్తి మే 02**
రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపా ధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశం వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి నియోజక వర్గ శాసనస భ్యులు తూడి మెగా రెడ్డి , రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.చిన్నారెడ్డి మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలపడానికి రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంక్షేమం ,అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్ర ప్రగతి వైపు అడుగులు వేస్తున్నారని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంబడే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంపు, రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ, 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్ల ,రేషన్ కార్డులు ,సన్న బియ్యం , విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు, మెస్ చార్జీల పెంపు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, క్వింటాల్ సన్న వడ్లకు 500/- రూపాయల బోనస్, ఇస్తున్నామని అన్నారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నేరుగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని అన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం




ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన 8 లక్షల కోట్ల అప్పులకు, వడ్డీలు కట్టుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేస్తున్నామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని నియోజక వర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలలో అనేక వసతులు, స్కూల్ పిల్లలకు బుక్స్, స్కూల్ డ్రెస్సులు, మధ్యాహ్న భోజనంతో పాటు వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ఉదయం టిఫిన్ పెట్టేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.మహిళల అక్షరా స్యత సమాజానికి చాలా ఉపయోగకరమని కాబట్టి మహిళలను చదవడానికి ప్రోత్సహించాలి అని, ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో పని చేస్తుందని అన్నారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అడవి ప్రాంతం 15% మాత్రమే ఉండేది ప్రస్తుతం 24% పెరిగిందని వచ్చే వర్షాకాలంలో అనేక మొక్కలు నాటి 33% శాతానికి పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.రైతులు రసాయనిక ఎరువులను తగ్గించి కృతిమ ఎరువులను వాడి భూసారాని పెంచడానికి కృషి చేయాలని, పంట మార్పు వల్ల అనేక లాభాలు ఉన్నాయని అన్నారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించడమే ప్రజా పాలన యొక్క ముఖ్య ఉద్దేశమని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి, పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి,అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల నెత్తిన బిజెపి గ్యాస్ బండ.. తక్షణం ఉపసంహ రించాలి: సిపిఐ



**తొలి సమయం, వనపర్తి మే 02**
వాణిజ్య సిలిండర్ ధరను రూ. 993 కు పెంచి వినియో గదారుల బిజెపి పాణిజ్య గ్యాస్ బండ వేసిందని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ విమర్శించా రు. శనివారం సిపిఐ ఆఫీస్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. 19 కిలోల సిలిండర్ రూ.2321 ఉండేద ని ఏకంగా రూ. 993 పెంచడంతో రూ. 3315కు పెరిగింద న్నారు. ఒకేసారి సిలిండర్ పై ఇంత ధర పెంపు బిజెపి పాలనలోనే జరిగిందన్నారు. ఇది పరోక్షంగా ప్రజలపైనే భారం పడుతుందన్నారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ఉపయోగించి హోటల్లు రెస్టారెంట్లు టీ దుకాణాల తినుబండారాలు తయారు చేస్తారని, గ్యాస్ ధరపించ డంతో వాటి రేట్లు అమాంతం పెంచేసి అవకాశం ఉందన్నా రు. వనపర్తి జిల్లాలో మామూలు హోటల్లో అధికంగా ఉంటాయని ఎక్కువమంది గ్యాస్ ను ఉపయోగిస్తారని వారు తయారు చేసే ఉత్పత్తులపై ధర పెంచుతారు అన్నారు. ఈ ధర రూ. 10 ఉందని అమాంతము 15కి పెరిగే అవకాశం ఉందన్నారు. టిఫిన్లు ధరలు రూ. 50 నుంచి 60 ఉన్నాయని రూ. 80 కి పెంచే అవకాశం ఉందన్నారు. తన ప్రాంతాలకు ప్రయాణాలు చేసేవారు ఆసుపత్రులకు వెళ్లేవారు అనివార్యంగా ఓటర్లు రెస్టారెంట్ లోనే భోజనం టిఫిన్ చేయాల్సి వస్తుందని వారందరిపై భారం పడుతుందన్నారు. బిజెపి చెప్పే మాటలకు చేతలకు పొంతనలేదన్నారు. పెంచటం లేదంటూనే ధరలు పెంచుతూ సామాన్యులను నడ్డి విరుస్తు న్నారని విమర్శిం చారు. ఇప్ప టికే డీజిల్ పెట్రోల్ సరఫరా లో కేంద్ర విఫలమైందని వాడి ధరలు కూడా పెంచే ఆలోచన లో ఉందన్నారు. వంటగ్యాస్ సిలిండర్ ధర పెంపు కూడా ఎంతో దూరంలో లేదన్నారు. ధరలు పెంచమంటూనే పెంచి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను సమీకరించి ప్రతిఘటించి తీరుతామన్నారు. పెంచిన వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను తక్షణం రూ. 2215 కు తగ్గించాలని డిమాండ్ చేశారు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సీనియర్ నేత పృథ్వీనాదం, శేఖర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తు నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై మే డే స్ఫూర్తితో పోరాడాలి



**తొలి సమయం, వనపర్తి మే 02**
పోరాడి సాధించుకున్న చట్టాలను కాపాడుకునేందుకు ఉద్యమంసిఐటియు సిపిఎంచికాగో నగరంలో కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు మే డే స్ఫూర్తితో పోరాటాలకు కార్మికుల సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి జబ్బర్, సిఐటియు సీనియర్ నాయకులు జి వెంకటయ్య లు అన్నారు శుక్రవారం మేడే కార్యక్రమాన్ని పురస్కరించు కొని పాన్గల్ మండలంలో సిఐటియు మండల కన్వీనర్ సూర్యవంశం రాము అధ్యక్ష తన మేడే ఉత్సవాలను నిర్వహించారు,పాన్గల్ మండల కేంద్రంలో సిఐటియు సిపిఎం ఆధ్వర్యంలో సిఐటియు జెండాను సీనియర్ నాయకులు జి వెంకటయ్య, సిపిఎం జెండాను మండల కార్యదర్శి బాల్య నాయక్ లు ఆవిష్కరించారు.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జబ్బర్ పాల్గొని మాట్లాడుతూ కార్మికుల ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న పనిగంటలను కేంద్ర ప్రభుత్వం పెంచిందని కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేస్తుందని, లేబర్ కోడ్ అమలు చేయడం అంటే కార్మికుల హక్కులను పెట్టుబడిదారులకు కట్టబెట్టడమే అవుతుందని, బ్రిటిష్ కాలం నుండే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తొలగించడం సిగ్గుచేటు అని అన్నారు, దేశం మొత్తం కరోనాతో అతలాకుతలం అవుతుంటే దుర్మార్గంగా కేంద్ర ప్రభుత్వం 2019 2020లో లేబర్ కోడ్ లను తీసుకురావడం దేనికి సాంకేతికమని వారు ప్రశ్నించారు, కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో సంపన్నులు పెరిగారని, నిరంతరం కష్టపడుతున్న కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంధం భగత్, దేవేందర్, భీమయ్య, జంబులయ్య సర్పంచ్ తెల్లరాళ్లపల్లి, రేగి చెట్టు నిరంజన్ రేమద్దుల సర్పంచ్, ఎం వెంకటయ్య, కృష్ణయ్య, వేణు, భాస్కర్, కమలాకర్, నరేందర్, మల్లేష్, నాగన్న, సిఐటియు అనుబంధ సంఘం యూనియన్లు అంగన్వాడి ఉద్యోగులు, ఆశా కార్యక ర్తలు, గ్రామపంచా యతీ కార్మికులు వివిధ రంగాల కార్మికులు పాల్గొని మేడే ఉత్సవాలను విజయవంతం చేశారు.సిపిఎం ,సిఐటియు ఆధ్వర్యంలో రేమద్దుల, కేతపల్లి, తెల్ల రాళ్లపల్లి, బుసిరెడ్డిపల్లి, తెల్ల రాళ్లపల్లి తండాలో మేడే ఉత్సవాలు నిర్వహించాం